# ఇంటర్వ్యూ ✕

రచన :
శ్రీ సి. కేశవరావు.

అప్పుడే ప్లాటుఫారము మీదాగింది రైలు, చిన్నగా పూలవర్షం కురుస్తుంది. ప్లాటుఫారము మీద జనులు రైలు ఎక్కడానికి ఆతురతపడుతున్నారు, ఎవరు వారికథను వారు వల్లించుకొంటున్నారు అక్కడి కూలిజనం, అప్పుడే కాలిడిన దామోదరం ఒకచేత జిప్ బ్యాగు 'వో' చేత బెడ్డువో'లు టికెట్టుపట్టుకొని బహు కష్టముమీద ఫస్టుక్లాసు కంపార్టుమెంటులో కాలిడ్డాడు. చేతిలోని రెండు లోడ్సును అక్కడ పెట్టివేసి తుఫాను వెలసినట్లు, నట్ట నడుసముద్రములో కొట్టుకొనిపోతూ చేతికి వూత దొరికినవాడిలా 'అబ్బా' అని కూలబడ్డాడు ప్రక్కనేయున్న సీటులో. అంతలో ఓయువతి 'రండీ' ఇటుకుర్చోండి అని అంది చిరునవ్వులు చిందించుతూ 'పరవాలేదు' అన్నాడు దామోదరం రానినవ్వు నవ్వుతూ.

గార్డు విజిల్ ఊదాడు. 'డిలెక్సు' ప్లాటుఫారంవదిలింది. కొండలు గుహాలుదాటిపోతుంది అడివిలో కొండపాము ప్రాకినట్లుప్రాకుతుంది. గుప్ గుప్ మని పొగలతో విసుగెత్తించింది దామోదరంకు. 'అబ్బా ఓ స్టేషన్ ఐనా దెగ్గరలేదే' అన్నాడు గొనుగుతు. దగ్గరనేయున్న పోర్టరును పిలిచి 'ఏమోయ్ పక్క స్టేషనులో కాఫీదొఱుకుతుందా' యనియన్నాడు, వాడు లేదని తెలూపాడు. దాంతో నిస్పృహచెందాడు దామోదరం.

'ఏంకావాలండి' యంది యిదివరకు పరిచయమున్నట్లు.

'ఏమీలేదండి' అన్నాడు. అదోరకంగా. కాని ఆమె మరల పలకరించి 'కాఫీకావాలా' యంది. 'ఉన్నాయా' యని పోయినప్రాణము వచ్చినట్లు యన్నాడు. దాంతో ఆమెకు నవ్వొచ్చింది. ప్రక్కఉన్న ఫ్లాస్కుతీసుకొని ఓ ½ గ్లాసు కాఫీ పోసి ఆయనకిచ్చింది. తాపీగాత్రాగి అబ్బ! 'Many thanks' యని యన్నాడు, 'Mention not' యని తిరుగు జవాబొచ్చింది యామె మృధువైన కంఠమునుండి.

'తమరు' యంది చిన్నకంఠముతో.

'దామోదరం'యని అంటారు. M.B. B.S. చదివాను అన్నాడు సరిగా.

'ఓ: Very good, Very good'

'ఆ ఎదో లెండి:'

'అదిసరే కాని: మీరు చాలాముక్తసరిగా మాట్లాడుతారె.'

'ఆ అదికాదండి: మీ పేరు.'

'ఆశా!' యని యంటారు 'యనియంది చిరెనగవు చిందించుతూ, 'పేరు బలేయుంది' యన్నాడు దామోదరం,

రైలు కదిలిపోతుంది, ఆశాలో ఏవో ఆశారేఖలు పుట్టుతున్నాయ్. దామోదరంతో మరీ మాట్లాడాలనియుంది ఏమిమాట్లాడితే ఏమో! తెలీదు,

'మీ రెంతవఱకు వస్తారండి' యని యంది కంఠము సరిచేసుకుంటూ.

'తుని వెళ్లుతున్నానండి, అక్కడ ఓ బంధువులుంటె' యన్నాడునవ్వుతూ,

'తునిలో ఎవ్వరండి'

'డాక్టరు వేంకటేశం'

ఆ పేరు వింటుండగానే ఎక్కడలేని నవ్వు పుట్టుకొచ్చింది చిన్న నవ్వునవ్వి 'మీ కేమి కావాలండి'

'మీకు తెలుసా?'

'అదే కొద్దిగా పరిచయము. మాది ఆ వూరే. అందువల్ల...

'అయితే మీకు...'

'మామగారు కావాలిలేండి' అన్నాడు ఆపుకోలేని నవ్వు నవ్వుతూ!

'ఎలాయండి'

'చాలాదూరం సంబంధములేండి' యని నవ్వాడు. దామోదరం.

ఆశాపై మమత ఎక్కువవుతూయుంది. ఆశారేఖలు తనలో రేకెత్తుతున్నాయ్. ఆశాతో మరీ మరీ మాట్లాడాలనిపించింది,

'మరీ! మీదావూరేనా!'

'అవునండి' యంది ముక్తసరిగ.

అయితే లాడ్జింగు చూసిపెట్టారా!' యని యన్నాడు ప్రాధేయపడుతూ.

'లాడ్జింగు ఎందుకండి' మీ వేంకటేశం మామగారున్నారుగా?

'ఆ' పోగానే వారింటికెలా పోయేది?

'అంటే! మీరేమైన అమ్మాయిని చూడాలని పోతున్నారా! యంది చిరునవ్వు తొలకరింపజేస్తూ.

'అదే లేండి'

రైలు ఆగింది. విజయవాడ స్టేషన్లో. ఎక్కేవాండ్లు దిగేవాండ్లుకు సందులేదు. ఒకటే రష్...ఈ లల కేకలు మిన్నుమిట్టుతున్నాయ్. రైలుల పొగలు సుడిగుండాలుగా నీలాకాశంలో ఎగురుతున్నాయ్.

'ఏమండి! స్టేషన్ లో వెళ్ళివస్తానని రైలు దిగింది. స్టేషను వైపున నడిచింది. స్టేషను మాస్టరుతో ఓమాటాడి ఫోను తీసుకుంది. 'ఫ్రెండ్...వస్తున్నారు. మనగెస్ట్ హౌస్ సర్ది పెట్టండి' యని ఫోను చేసి రైలు వంక నడిచింది స్టేషనుమాస్టరుకు థాంక్సు చెప్పి. రైలు ఎక్కింది, చిరు నవ్వులు చిందించుతూ.

దామోదరం ఉవ్విళ్ళూరుతున్నాడు. పట్టరాని సంతోషం వచ్చింది. ఆశాముఖము చూస్తూనే. తనుపోతూన్నది ఓ యింటర్వ్యూకు తను వచ్చిన కార్యము భిన్నంకాకుండ సాగాలని తనలో ఆశారేఖలు రేగాయి.

ఆశా మొగం తనలో గూడుకట్టుకొని తనలో వింత వింత భావాలు రేకెత్తించుతుంది.

ఆశా మనసులో దామోదరం తొనకిసలాడుతున్నాడు.

రైలు ఆగింది తునిలో. ప్లాటుఫారముపై నున్న యిద్దరి కూలివాండ్లను పిలిచాడు దామోదరం. లగేజి వాండ్లపై బెట్టి యిద్దరూ బయలుదేరారు.

ఆషా కొంతదూరము పోయాక 'కూలి' యని పిల్చింది.

తుపాకి పేలినట్లు భయపడి కూలి వెనుదిగిరి చూచాడు. ఆ యింటిలో మొదటి సూట్ కేసు పెట్టమంది. కూలి పెట్టి పెట్టెనెత్తికెత్తుకున్నాడు.

''ఏమండి నేను వస్తా' యిప్పుడే మీాల్సు వస్తుంది. ఆ బాత్ రూములో స్నానం

DEPENDABLE PLACE
*For* DELIGHTFUL
DRESS GOODS

BENARES,
BANGALORE,
BENGAL, etc.
**SAREES**
SILKS of EVERY STYLE HANDLOOM COTTON SAREES, DHOTIES and other Clothing materials.

ALL OF THE HIGHEST QUALITY

**S. R. B. Kuppuswamy Iyer & Son,**
(Formerly:—S. R. BALUSWAMY IYER & SONS)
**230, East Marret Street, Madurai.** Phone: 36
**117, Nyneappa Naick Street, P. T. Madras.** Phone: 3506

చేయండి' అంది తొందరగా పనియుండి పోయే దానిలా!

'సరే! Many thanks for your Kindness' యన్నాడు ఆదోరకంగా దామోదరం.

ఫోను రిసీవరు చేతికందింది. సాయంత్రము మూడుగంటలకు వస్తామని వేంకటేశంగారికి ఫోను చేసేడు దామోదరం.

* * *

'ఏది ఎక్కడికి పోయిందా యది యిప్పు డొచ్చింది మహారాజుబిడ్డలా అప్పుడే మాయ మయింది. పెండ్లివాండ్లు వస్తాయుంటె మరె క్కడికి పోయిందె. ఏమన్నా యుంటె సరి... చదువుకుంది. దానికంటె చాకలిది మేలు, సమయస్ఫూర్తికి ప్రవర్తించుతుంది. ఎటుపో యుండే' యనియుంది జీవన్.

'జీవనా' జీవనా! నీ దుంపతెగ: ఆశా యెట పోయిందే! ఒంటిగంట కావస్తాంది 3 గంటలకు వస్తాడట. ఏదో రంగూ, హంగూ యుంటేగదూ, మన చక్కదనాలపిల్ల చూచేది' యని ఆతురతగా పచార్లు కొట్టుతున్నాడు వేంకటేశం.

తాఫీగా వస్తుంది కూనిరాగాలు తీసుకుంటూ ఆశా; 'ఏమిటే ఎక్కడికి పోయావు. ఇప్పుడే రైలు దిగావు అప్పుడే బయలుదేరావు పచార్లు చేయడానికి 'సరేకానిరా' మరి కాస్తో కూస్తో ముస్తాబై కూర్చుంటే గదూ మొగుడు దొరికేది. చదువుకున్నానులే, నాకేమి? నా చదువుచూచి చేసుకొంటాడులే అని అనుకున్నావా? ఏమిటే నీ ధీమ? కాసి!' అంది. జీవన్ ఆశాలత బుగ్గ గిల్లింది.

ఆశాలత ముస్తాబవుతుంది. పెండ్లికూతురై ముచ్చట గొల్పుతుంది. అప్సరస దిగివచ్చిందా యని యనిపించింది. కండ్ల కొలికలు కాటుక దీర్చి దిద్దారు. ఆ కర్ణాంతర నేత్రాలైయ్, అందం ముప్పిరిగొంది. నవయౌవ్వన నాట్య తారయై నగవుల చిందించుకొంది. సొగసు పూలు విరియ పూసింది. ఆ పూల కెందమ్మిల నుండివచ్చు సువాసనా లాఘ్రాణించాలని యుంది మనసులో ప్రకృతికి. ప్రకృతి విస్తుపోయి నిశ్చేష్టురాలయి మిన్నకుంది. 'నా కడుపులో యింత భాగ్యవతి పుట్టిందా' యని అనుకుంటోంది జీవన. జీవనకు నూత్న జీవము పోసింది. ఆశాలత. నూత్నోజ్జీవము పులకరించింది. 'నాచిట్టి' యని మెటికలు విరిచి ముద్దిడుకుంది కెందావు లూరెడు యా చిన్ని పెదములతో. తనలో తాను తన అందానికి మురిసి ఆనందంలో ఈదులాడుతుంది ఆశాలత. తనకై భావ వస్తున్నాడు. తను అందంగ లేనేమోయని యంటాడేమో ఆశా మోజుపై, యని నగవలేక నవ్వుతూంది మబ్బుల చాటున దాక్కొని నవ్విన 'చందమామలా'.

దామోదరంగారు 'వస్తున్నారమ్మా' యని కేక్కొట్టింది దీదీ. అంతా నిశ్శబ్దము. వెంకటేశం ఆతురతో యన్ని సర్దుతున్నాడు. గది ఘుమాళించిపోతుంది. దామోదరం కాలిడ్డాడు గదిలో. అతనికి స్వాగతం చక్కగ యిచ్చాడు వేంకటేశం. లోకాభిరామాయణం మొదలెట్టాడు వేంకటేశం. ఓ చెవున వింటూ ఓ చెవును విదిలించుతున్నాడు దామోదరం.

ఉన్నట్టుండి 'మెడిసన్ పాసయి ఎన్నిరోజులయిందండి' యని యన్నారు వేంకటేశం.

'రెండుసంవత్సరాలు' యని క్లుప్తంగా జవాబిచ్చాడు. అమ్మాయి ఆశా! ఓసారి యిటు రామ్మా! ఆ కాఫీ తీసుకొని యన్నాడు వేంకటేశం.

రెండు కాఫీలు ట్రేలో పెట్టుకొని వస్తుంది. చిన్న నడుపులతో వయ్యారం వొలకింప జేస్తూ కొంటె చూపులతో, ముద్దునవ్వు వొలకరించుతూ వస్తోంది ఆశాలత. కాని ఆశాలతవైపే చూడకుండ తనలో ఆశాపై ఆలోచనలు పోనిచ్చి వర్ణించుకుంటూ కూచున్నాడు దామోదరం.

'ఇదండి' యంది మృధుమధురమైన కంఠముతో ఆశాలత. తలెత్తి చూచాడు. తనకు పిచ్చిపట్టినట్టయింది. తను మోసపోతున్నానా? లేక నిజమా? యని విస్తుపోయి యాలా చూస్తూ... వెనుదిరిగిచూచి ఓ నవ్వు చిందించి సిగ్గుతో లోనికెళ్లింది. 'తను మోసపోయానా!' యని యనుమాన మొచ్చింది. 'వస్తానండి' యని లేచాడు దామోదరం. సంతోషంతో ఇంటర్వ్యూ విషయాని తల్చుకుంటూ "సంతృప్తి" యంటూ.

ఎల్లప్పుడూ...
'ఎం. హెచ్. ఎం.'
బనియన్లనే ఉపయోగించండి,
అవి చాలా మేలైనవి.
మదన్ హోయిసరి మిల్స్.,
కోయమత్తూరు-1.